
RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 236 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 22-3-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక :236 | ఎడిటర్ : కంచెర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 22-3-2026 | పేజీలు : 8 | రూ: 2/-

## తిరుమలలో మనవడితో

# సీఎం చంద్రబాబు..





- సామాన్య భక్తుడిలా శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు కుటుంబం
- ఏటా దేవాన్ష్ పుట్టినరోజున అన్నదానానికి విరాళం ఇవ్వడం ఆనవాయితీ
- భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డన
- తిరుమల వీధుల్లో నడుస్తూ.. భక్తుల సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు..
- తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**తిరుమల, సిటిజన్ టైమ్స్**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ, ఆయన ఎలాంటి ప్రోటోకాల్ తీసుకోకుండా సామాన్య భక్తుడిలా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచే స్వామివారి దర్శనానికి వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన మనవడు దేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకుని చంద్రబాబు కుటుంబసమేతంగా తిరుమల వచ్చారు. ఆయన వెంట అర్ధాంగి భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ ఉన్నారు. ముఖ్యమంత్రిగా మహాద్వారం గుండా నేరుగా ప్రవేశించే అవకాశం ఉన్నప్పటికీ, చంద్రబాబు తన పాత పద్ధతినే

తరువాయి 2లో..

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

## మంత్రి లోకేశ్..

**పేద ముస్లిం కుటుంబానికి కొత్త ఇల్లు**



**మంగళగిరి, సిటిజన్ టైమ్స్**

మంగళగిరిలో ఓ పేద ముస్లిం కుటుంబానికి ఇచ్చిన మాటను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారు. గతేడాది పవిత్ర రంజాన్ మాసంలో చేసిన వాగ్దానాన్ని ఏడాది తిరగకముందే నెరవేర్చి, వారికి కొత్త ఇంటిని నిర్మించి ఇచ్చారు.

**వివరాల్లోకి వెళితే...** గతేడాది రంజాన్ మాసం సందర్భంగా మంత్రి లోకేశ్ మంగళగిరి బస్టాండ్ సమీపంలో

తరువాయి 2లో..

### ఆధునిక యుద్ధం..

# సరిహద్దులు దాటింది

**ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యం పెంపు**

**'నారీ శక్తి'కి ఊతం : రాజ్‌నాథ్ సింగ్**



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**


ఇంటర్నెట్ డెస్క్: నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ (=ఖుయిఅఫ్‌ష్ట్ర ా౹అఅస్త్రష్ట్ర) పేర్కొన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు. వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న

తరువాయి 2లో..

### ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు

## ప్రధాని మోదీ ఫోన్

**పశ్చిమాసియా యుద్ధంపై కీలక చర్చ**



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు, యుద్ధ వాతావరణం ఉగ్రరూపం దాల్చుతున్న తరుణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మరోసారి ఫోన్‌లో సంభాషించారు. శనివారం జరిగిన ఈ ఫోన్ కాల్‌లో మోదీ ఇరాన్ ప్రజలకు ఈద్, నౌరూజ్ (పర్షియన్ నూతన సంవత్సరం) పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు నేతలు ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై కీలక అంశాలను చర్చించుకున్నారు. ఇజ్రాయెల్, అమెరికాతో ఇరాన్ ఘర్షణ పూరిత వాతావరణంలో ఉన్న నేపథ్యంలో ఈ సంభాషణకు దౌత్యపరంగా

తరువాయి 2లో..



## ఇరాన్ చమురుపై భారత రిఫైనరీల దృష్టి

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

యుద్ధం కారణంగా సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ ముడి చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు అమెరికా పేర్కొన్న విషయం తెలిసిందే. దీంతో, ఆ చమురును భారత్ సహా ఆసియాలోని ఇతర రిఫైనరీలు కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాలు, చెల్లింపుల విషయంలో అమెరికా నుంచి స్పష్టత కోసం ఆయా సంస్థలు వేచి చూస్తున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి అంతర్జాతీయ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్‌కు చెందిన 170 మిలియన్ బ్యారెళ్ల చమురు ఇప్పటికే సముద్ర మార్గంలో ఉండగా.. యుద్ధం కారణంగా నిలిచిపోయింది. వీటికి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టిన అమెరికా.. మార్చి 20 లేదా అంతకుముందు నౌకల్లోకి లోడ్ చేసి ఏప్రిల్ 19 నాటికి డిశ్చార్జ్ కావాల్సిన ముడి చమురుకు 30 రోజుల సడలింపు ఇస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అమెరికా ఆర్థిక శాఖ మంత్రి స్కాట్ బెసెంట్ ఓ ప్రకటన చేశారు.

### ప్రతి 45 రోజులకు

## ఒక ఎయిర్‌పోర్ట్

**రామ్మోహన్ నాయుడు**




**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

ప్రపంచంలోనే సురక్షితమైన దేశంగా భారత్ నిలిచిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. భారత్ సుస్థిరమైన వృద్ధిని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని

తరువాయి 2లో..



## నతాంజ్‌పై మళ్లీ దాడులు

### ఖండించిన ఇరాన్

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రంపై మరోసారి దాడులు జరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా-ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు చేశాయని తస్నిమ్ వార్తాసంస్థ తెలిపింది. అయితే, రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల నివాసితులకు ఎలాంటి ప్రమాదం లేదని పేర్కొంది. ఈ దాడులను ఇరాన్ అణు ఇంధన సంస్థ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్‌లు నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్‌ను లక్ష్యంగా చేసుకున్నాయని మండిపడింది. ఈ దాడులు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ), ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. తాము జరిపిన దాడులతో ఇరాన్‌కు భారీ

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# మళ్ళీ కిరోసిన్ ....గ్యాస్ కొరత వేళ !

వెనకటి రోజులు గుర్తున్నాయా. కట్టెల పొయ్యి నుంచి కాస్తా ఉపశమనం కోసం వచ్చినవే కిరోసిన్ స్టవ్ లు. అవును ఒక సమయంలో కిరోసిన్ స్టవ్ లకు ఎంతో డిమాండ్ ఉండేది. జనాలు కూడా కిరోసిన్ కోసం రేషన్ షాపుల వద్ద క్యూ కట్టే వారు. కట్టెల పొయ్యి పెట్టే పొగ మంటలకు కళ్ళ వెంబడి నీరు కారుతూంటే ఆ బాధలు భరించలేక కిరోసిన్ వైపు మళ్ళారు. అయితే తరువాత కాలంలో జనాలందరినీ ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ల వైపు నడిపించాయి. ఇపుడు పశ్చిమాసియా యుద్ధం పుణ్యమాని అలాంటి పరిస్థితులు తిరిగి రాబోతున్నాయి. గ్యాస్ కొరత పట్టి పీడిస్తోంది. హర్మూజ్ జల సంధి అవతల రెండు పదుల సంఖ్యలో భారత్ నౌకలు ముడి చమురుతో నిలిచిపోయాయి. యుద్ధం చూస్తే ఇప్పట్లో ఆగేట్లు లేదు, దాంతో గ్యాస్ మీద ఆధారపడకండి అని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచిస్తోంది. అంతే కాదు ఆల్టర్నేషన్ వైపు చూడమంటోంది. ఇండక్షన్ స్టవ్ లను వాడాలని కూడా కోరుతోంది అలాగే ఇపుడు రాష్ట్రాలకు కిరోసిన్ ని కూడా సరఫరా చేసేందుకు ముందుకు వస్తోంది. దాంతో మళ్ళీ జనాలు క్యూలు కడుతూ కిరోసిన్ ని ఇంటికి పట్టుకెళ్ళే రోజులు వచ్చేశాయన్న మాట. ఇదిలా ఉంటే ఏపీలోని అన్ని రేషన్ షాపులలో ఈ నెల 23 నుంచి కిరోసిన్ ని పంపిణీ చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాదు ప్రతీ రేషన్ కార్డు దారుడికి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. హార్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్టు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా పేర్కొన్నారు. దాంతో అప్పటి వరకూ గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టుగా మంత్రి నాదెండ్ల తెలిపారు. కేంద్రం సూచనలు కానీ రాష్ట్రాలు చేపడుతున్న చర్యలు కానీ చూస్తే గ్యాస్ కొరత బాగానే ఉంది. ఈ కష్టాలని అధిగమించేందుకు ప్రజలు కూడా ఆల్టర్నేషన్ మార్గాలు అనుసరించాలని అంటున్నారు. అంతే కాదు గ్యాస్ ని చాలా పొదుగుపా వాడుకోవాలని కూడా సూచిస్తున్నారు. ఇక అందుబాటులో కిరోసిన్ ని కూడా ఉంచుకోవడం మంచిదని చెబుతున్నారు. వీలైతే కాస్తా ఆరు బయలు ప్రదేశం కలిగి ఉన్న వారు అయితే కట్టెల పొయ్యి వంటకు కూడా సిద్ధపడడం మేలు చేస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైనా ఇది అందరికీ ఇబ్బందికరమైన కాలంగానే ఉంది అని అంటున్నారు. దాంతో ప్రతీ ఒక్కరూ సహకరించడమే కాదు తాము కూడా వీలైనంత పొదుపు అదుపు చర్యలు తీసుకుంటేనే ప్రభుత్వాల మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది అని అంటున్నారు.

## తిరుమలలో మనవడితో

# సీఎం చంద్రబాబు..






అనుసరించి సాధారణ క్యూలైన్‌లోనే వెళ్లారు.

**ఏటా దేవాన్ష్ పుట్టినరోజున అన్నదానానికి విరాళం ఇవ్వడం ఆనవాయితీ..:** శ్రీవారి దర్శనం అనంతరం చంద్రబాబు కుటుంబ సభ్యులు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్‌లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. ఈ అన్నదానం కోసం ఒక రోజుకు అయ్యే ఖర్చు రూ.44 లక్షలను ఆయన కుటుంబం ఇప్పటికే శ్రీవారి అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందించింది. చంద్రబాబు నాయుడు ఈ ట్రస్టుకు విరాళం ఇవ్వడం ఇది 12వ సారి కావడం గమనార్హం. ఈ పర్యటనలో భక్తి, సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తిరుమలలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

శ్రీవారి దర్శనం పూర్తయ్యాక, ఆలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, దేవాన్ష్‌తో కలిసి కాలినడకన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి బయలుదేరారు. ఈ క్రమంలో మాడ వీధుల గుండా వెళ్తూ దారిపొడవునా ఉన్న భక్తులకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన భద్రతా సిబ్బందిని పక్కకు జరిపి, భక్తుల వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. పలువురు భక్తులతో ఆయన, మనవడు దేవాన్ష్ కలిసి ఫొటోలు దిగారు. భక్తులు దేవాన్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన సత్రానికి చేరుకున్న చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి ఈ సేవలో పాల్గొనడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

**భక్తుల సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు..:** సీఎం చంద్రబాబు నాయుడు మనవడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కుమారుడైన దేవాన్ష్ జన్మదిన వేడుకలు శనివారం తిరుమలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం సీఎం చంద్రబాబు తిరుమల వీధుల్లో నడుస్తూ సామాన్య భక్తులతో ముచ్చటించారు. శ్రీవారి దర్శనం త్వరితగతిన పూర్తయ్యేలా చూసేందుకు త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనున్నట్టు భక్తులకు హామీ ఇచ్చారు. ఇవాళ ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి భువనేశ్వరి, మంత్రి లోకేశ్, దేవాన్ష్ కలిసి వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయానికి చేరుకున్నారు. వీరికి టీటీడీ అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాన్ష్ పుట్టినరోజును పురస్కరించుకుని, శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు ఒకరోజు వితరణ ఖర్చు కింద రూ.44 లక్షల భారీ విరాళాన్ని నారా కుటుంబం అందజేసింది. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, దేవాన్ష్ స్వయంగా భక్తులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమాల తర్వాత సీఎం చంద్రబాబు తన కాన్వాయ్ దిగి తిరుమల మాడ వీధుల్లో కొద్దిసేపు కాలినడకన పర్యటించారు. ఈ సమయంలో భక్తులను ఆపి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం నాణ్యత ఎలా ఉందని ప్రశ్నించగా, చాలా బాగుందని భక్తులు బదులిచ్చారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని పలువురు భక్తులు కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యం కోసమే టీటీడీ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, దర్శన ప్రక్రియను వేగవంతం చేయడానికి ఏఐ టెక్నాలజీని తీసుకువస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం. రవిచంద్ర, పలువురు ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

**తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు..:** తిరుమల శ్రీవారి భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచే దిశగా కీలక అడుగు పడింది. తిరుమలలో స్టేట్ ఫుడ్ లాబరేటరీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్మించిన అత్యాధునిక వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యి, పప్పులు, ఇతర ముడిసరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించి, భక్తులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రసాదాలు అందించాలనే లక్ష్యంతో ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చారు.

ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మనవడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల వచ్చిన సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, మనవడు దేవాన్ష్ ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మహాద్వారం ద్వారా నేరుగా ఆలయ ప్రవేశం చేసే అవకాశం ఉన్నప్పటికీ, తన ఆనవాయతీని కొనసాగిస్తూ సామాన్య భక్తుడిలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే స్వామివారి దర్శనానికి వెళ్లారు. సీఎం అయిన తొలిసారి నుంచి ఆయన ఇదే పద్ధతిని పాటిస్తున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించగా, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏటా మనవడు దేవాన్ష్ పుట్టినరోజున అన్నదాన ట్రస్టుకు విరాళం ఇచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం కొనసాగిస్తోంది. ఈ ఏడాది కూడా ఒకరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.44 లక్షల విరాళాన్ని అన్నదానం ట్రస్టుకు అందజేశారు. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 12 సార్లు ఈ విరాళాన్ని అందించారు. దర్శనానంతరం సీఎం, ఆయన కుటుంబ సభ్యులు కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనానికి చేరుకున్నారు. అక్కడ భోజనం చేస్తున్న భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించి, వారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాడ వీధుల్లో నడుచుకుంటూ వెళుతున్న ముఖ్యమంత్రిని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. ఈ క్రమంలో, చంద్రబాబు తన సెక్యూరిటీ ప్రోటోకాల్ ను పక్కనపెట్టి, నేరుగా భక్తుల వద్దకు వెళ్లి వారితో కరచాలనం చేస్తూ, ఫొటోలు దిగుతూ ఆనందం కలిగించారు. ఈ క్రమంలో ఓ భక్తురాలు సీఎంకు కరుంగలి మాలను బహూకరించగా, ఆయన ఆప్యాయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుమలలో అందుతున్న సౌకర్యాలపై సీఎం భక్తులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా లడ్డూ ప్రసాదం నాణ్యత గురించి అడగ్గా, గతంతో పోలిస్తే నాణ్యత చాలా మెరుగుపడిందని, రుచి బాగుందని భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని కొందరు భక్తులు కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆధునిక యుద్ధం..

# సరిహద్దులు దాటింది

రాజ్‌నాథ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు.

**ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యం పెంపు**

దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**'నారీ శక్తి'కి ఊతం**

సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

## మొదటి పేజీ తరువాయి

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న

# మంత్రి లోకేశ్..

నివసించే షేక్ షహెన్నా నివాసానికి ఆకస్మికంగా వెళ్లారు. అక్కడ షహెన్నా కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారి శిథిలావస్థలో ఉన్న రేకుల ఇంటిని మంత్రి పరిశీలించారు. తమ పూర్వీకులు నిర్మించిన ఆ ఇంటి స్థానంలో కొత్త ఇల్లు కట్టించి ఆదుకోవాలని షహెన్నా కుటుంబ సభ్యులు మంత్రిని కోరారు. వారి అభ్యర్థనకు స్పందించిన లోకేశ్, ఆ కుటుంబ బాధ్యతను తాను తీసుకుంటానని, కొత్త ఇల్లు నిర్మించి ఇస్తానని అక్కడికక్కడే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఏడాది పూర్తి కాకముందే షహెన్నా కుటుంబానికి నూతన గృహాన్ని నిర్మించి ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇచ్చిన హామీని మళ్లీ అదే రంజాన్ మాసం వచ్చేసరికి నెరవేర్చడం గమనార్హం.

### ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు

# ప్రధాని మోదీ ఫోన్

ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియన్‌తో మాట్లాడాను. ఈద్, నౌరూజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగల సమయం పశ్చిమాసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించాం" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఇరువురు నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చర్చల సందర్భంగా, పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికే కాకుండా, ప్రపంచ సరఫరా గొలుసులకు కూడా తీవ్ర అంతరాయం కలిగిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, అంతర్జాతీయ వాణిజ్యానికి జీవనాడి అయిన నౌకాయాన స్వేచ్ఛకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా, హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన షిప్పింగ్ మార్గాలు ఎల్లప్పుడూ తెరిచి ఉండి, సురక్షితంగా ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరుల భద్రత, సంక్షేమానికి ఇరాన్ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తమ పౌరుల భద్రతకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న సందేశాన్ని ఇది పరోక్షంగా తెలియజేసింది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరతలను నెలకొల్పేందుకు భారత్ చేస్తున్న దౌత్య ప్రయత్నాల్లో ఇదొక ముఖ్యమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు. వివాదాల పరిష్కారానికి చర్చలే సరైన మార్గమని భారత్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేసినట్లయింది. ఇదిలా ఉండగా, మార్చి 12న జరిగిన తొలి ఫోన్ సంభాషణలో కూడా ప్రధాని మోదీ పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పౌరుల మరణాలు, మౌలిక సదుపాయాల విధ్వంసంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలన్నది భారత్ స్థిరమైన వైఖరి అని ఆయన స్పష్టం చేశారు. సరుకు రవాణా, ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే భారత ఆర్థిక వ్యవస్థపై, ప్రాంతీయ స్థిరత్వంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు.

### నతాంజ్ అణుకేంద్రంపై

# మళ్లీ దాడులు..

నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించిన వేళ తాజా దాడులు జరగడం గమనార్హం.

యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే నతాంజ్‌పై ఓసారి దాడి జరిగింది. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (×ూజూూ) ఈ విషయాన్ని ధ్రువీకరించింది. శాటిలైట్ చిత్రాల ఆధారంగా.. అనేక భవనాలు దెబ్బతిన్నట్లు వెల్లడించింది. అయితే, రేడియేషన్ లీకేజీ ఉండకపోవచ్చని, అణు కేంద్రానికీ పెద్దగా నష్టం లేదని తెలిపింది. టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అణుశుద్ధి కేంద్రాన్ని గతేడాది సైతం అమెరికా, ఇజ్రాయెల్‌లు లక్ష్యంగా చేసుకున్నాయి.

### ప్రతి 45 రోజులకు

# ఒక ఎయిర్‌పోర్ట్

పేర్కొన్నారు. విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ప్రతి 45 రోజులకు ఒక విమానాశ్రయాన్ని ప్రారంభిస్తున్నాం. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యుడికి విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. ఎన్డీయే హయాంలో ఎయిర్‌పోర్టుల సంఖ్య 167 కు చేరింది. స్వదేశీ తయారీ విమానాలు అందుబాటులోకి వస్తే డొమెస్టిక్ సర్వీసులు మరింత విస్తృతమవుతాయి" అని పేర్కొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా పుష్పార్చన, శ్రీరామ సంకీర్త నార్చన



**విశాఖ పట్నం, సిటిజన్ టైమ్స్, మార్చ్ 21**

రానున్న శ్రీరామ నవమి పండుగ సందర్భంగా తమ ఆధ్వర్యంలో నగరంలోని ఎంవిపి కాలని టీటీడీ కళ్యాణ మండపంలో శ్రీ సీతా సమేత శ్రీరాముల వారికి కోటి మల్లెలతో పుష్పార్చన, శ్రీరామ సంకీర్తనార్చన, హనుమాన్ చాలీసా వేద ఆశీర్వచనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని శారదా సంగీత నిలయం అధ్యక్షురాలు భావరాజు విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు టీటీడీ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా శాస్త్రీయ సంగీత పాఠశాల నిర్వహిస్తున్నా నన్నారు. తమ సంస్థ నుండి సుమారు రెండు వందల మంది సంగీత విద్యార్థులచే వసంత నవరాత్రుల సందర్భముగా శ్రీ సీతా సమేత శ్రీరాముల వారికి కోటి మల్లెలతో పుష్పార్చన, శ్రీరామ సంకీర్తనార్చన, హనుమాన్ చాలీసా వేద ఆశీర్వచనం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయ సంకల్పించా మన్నారు. విద్యార్థులకు సనాతన ధర్మ విలువలు, భారతీయ సంస్కృతి సంప్రదాయములు తెలియ చేయుటకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రతబాగ్చి, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణ బాబు హాజరవుతా రన్నారు. ఈ ధార్మిక కార్యక్రమం నిర్వహించుటకు తాము ఎవరి వద్దా ఎటువంటి రుసుము వసూలు చేయటము లేదన్నారు.

# ఉత్తరాంధ్ర రూపురేఖలనే మార్చనున్న ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్



**విశాఖ పట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 21.**

అనకాపల్లిలో 1.35 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పనున్న స్టీల్ ప్లాంట్ వల్ల ఉత్తరాంధ్ర రూపురేఖలే మారి పోతుందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. శనివారం ఆయన విశాఖ ఉత్తర నియోజక వర్గం లోని 24వ వార్డు ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ పై కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా శ్రమిస్తున్నా రన్నారు. నారా లోకేష్ చొరవ వల్లే అనకాపల్లిలో 2200 ఎకరాల విస్తీర్ణంలో ఒక లక్షా 35వేల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అతి పెద్ద ఇంటిగ్రెటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాబోతుం దన్నారు. దీని స్థాపన వల్ల 55వేల మందికి ప్రత్యక్షంగానూ, మరి కొన్ని వేల మందికి పరోక్షంగానూ ఉపాధి దొరుకుతుందన్నారు. దీన్ని 2029వ సంవత్సరం కల్లా పూర్తి చేసి వినియోగంలోకి తెస్తారన్నారు. ఇది కాకుండా 1234 కోట్ల రూపాయల పెట్టుబడితో ఎర్త్ మూవర్స్ సంస్థ, 784 కోట్ల రూపాయల పెట్టుబడితో రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను ఉత్తరాంధ్రలో నెలకొల్పుతుం దన్నారు. గ్రీన్ హైడ్రోజెన్ సిటీ ప్రాజెక్ట్, క్లీన్ టెక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మెడ్ టెక్ జోన్, బిక్యూ టెక్స్టైల్స్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్తరాంధ్ర అన్నింటా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ విశాఖ పర్యటన

**విశాఖపట్నం మార్చి 21 (సిటిజన్ టైమ్స్)**

రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, కమ్యూనికేషన్స్, ఆర్ టి జి ఎస్ శాఖా మంత్రి నారా లోకేష్ 22 వ తేదీ రాత్రి కి వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకుని రాత్రి బస చేస్తారు. 23 వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు నక్కపల్లి మండలం వేంపాడు చేరుకుని ఏఎమ్ఎన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం విజయవాడ వెళతారు.



# అడవులు పరిరక్షణ మానవాళి బాధ్యత

## చిట్టడవులతో కర్బన వాయువులను తగ్గించుదాం

### నగరవనాల్లో పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు పెంచాలి - భూమికి పూర్వపు శోభను తీసుకు వేద్దాం

### ఆకుల చలపతిరావు, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ నర్సరీల అసోషియేషన్ ఆకుల చలపతిరావు





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మార్చి 21:**

అడవులు పరిరక్షణ మానవాళి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ నర్సరీల అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల చలపతిరావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం పెద్ద గాడి గ్రామంలోని సంకల్ప కళా గ్రామం లో ప్రపంచ అడవులు పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని సంకల్ప కళా గ్రామం, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ లు సంయుక్తంగా నిర్వహించాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇతివృత్తం "అడవులూ, ఆర్థిక వ్యవస్థలు" అన్నారు. అడవులు ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి, ఉపాధి అవకాశాల్లో కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు. అలాగే పర్యావరణ సమతుల్యతతో పాటు ఆర్థిక వృద్ధి కోసం సుస్థిర అటవీ నిర్వహణ అవసరాన్ని ప్రోత్సహిస్తుందని వివరించారు. చిట్టడవులతో కర్బన వాయువులను తగ్గించుదాం అన్నారు. నగరవనాల్లో పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు పెంచాలని , ఔషధ గుణాలు కలిగిన చెట్లు, కాలుష్యాన్ని నిర్మూలించే చెట్లు పెంచాలని కోరారు. భూమికి పూర్వపు శోభను తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేంగొ మేన్ అప్పాజీ మాట్లాడుతూ మన వృక్షాలను మనమే కాపాడుకోవాలి అని కోరారు. అడవులు మన ఆరోగ్యానికి,ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తాయి అన్నారు. అడవులు గ్రామీణ జీవనోపాధులకు ప్రధాన మైన మద్దతు ఇస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా 1.6 బిలియన్ మంది ప్రజలు అడవులపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ అడవులను ఆర్థిక లాభం కోసం మాత్రమే కాకుండా జీవవైవిధ్య పరిరక్షణతో ప్రధాన మైనవి గా గుర్తించాలన్నారు. మనం భూగోళం సమస్త జీవరాశి ఆవాశం అన్నారు. అందులో మనిషి ఒక భాగం మాత్రమే అనే ముఖ్యాంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసి నేచరల్స్ ప్రతినిధి టి సత్యన్నారాయణ , సంకల్ప కళా గ్రామం ప్రతినిధులు పార్వతి, జమిల్యా, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సమన్వయకర్త జె రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు.

# భైరవస్వామి ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యం

### - భక్తుల సౌకర్యాలే ముఖ్యం: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**సింహాచలం, సిటిజన్ టైమ్స్, 21 మార్చి**

సింహాచలం దేవస్థానం అనుబంధ ఆలయమైన భైరవస్వామి ఆలయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆలయ కార్యనిర్వహణ అధికారి జె. వెంకట్రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఐ. రాము, జీవీఎంసీ మధురవాడ జోనల్ కమిషనర్ పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే గంటా అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆలయానికి వెళ్లే కిలోమీటరు మేర రోడ్డు పూర్తిగా రాళ్ల తేలి భక్తులకు నడక సాగించడం కష్టతరంగా ఉంది. అటవీ శాఖ భూమి అయినప్పటికీ, భక్తుల సౌకర్యం కోసం ఈ రోడ్డును తక్షణమే అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదని, ప్రజల అవసరాలకే పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు విస్పష్టంగా చెప్పారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. భైరవస్వామి దర్శనానికి అమావాస్య, ఆదివారాలు మరియు ప్రత్యేక రోజుల్లో వేలాది మంది వస్తుంటారు. వారికి అవసరమైన మంచినీరు, టాయిలెట్లు, లైటింగ్ వంటి కనీస వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. కాశీ క్షేత్రం తరహాలోనే ఇక్కడ కూడా భైరవస్వామికి క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా ఆలయం వద్దే పూజా సామాగ్రి లభించేలా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భైరవస్వామి ఆలయ ముఖద్వారం (జుత్తీఘఅషెవ) వద్ద దేవస్థానం తరపున ఒక భవ్యమైన గ్రాండ్ ఆర్చ్‌ను నిర్మించాలని సూచించారు. "నిబంధనల పేరుతో భక్తులకు అసౌకర్యం కలిగించడం సరికాదు. వేలాది మంది నమ్మకంతో వచ్చే ఈ పుణ్యక్షేత్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం," అని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# "నీటిని ఆదా చేసి బాధ్యతాయుతంగా వినియోగించండి"

### - ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పిలుపు

**విశాఖపట్నం, మార్చి 21 (సిటిజన్ టైమ్స్)**



వేసవి కాలంలో ప్రజలు నీటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే నగర పరిపాలనకు సహకరించాలని ప్రపంచ జల దినోత్సవం -- 2026 సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ వివరిస్తూ ప్రస్తుతం విశాఖపట్నం నగరానికి రోజుకు సుమారు 400 మిలియన్ లీటర్ల నీటి అవసరం ఉండగా, 2047 నాటికి ఇది సుమారు 726 మ్మెల్డ్ కు పెరుగుతుందని తెలిపారు. విశాఖపట్నం వేగంగా పారిశ్రామిక మరియు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో నీటి అవసరం గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. నగరానికి దీర్ఘకాలిక నీటి భద్రతను కల్పించేందుకు జీవీఎంసీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ , సింగపూర్ వాటర్ సెంటర్, పబ్ సింగపూర్, ఇన్ఫ ఆస్ట్రేలియా వంటి అంతర్జాతీయ సంస్థల సాంకేతిక సహకారంతో సమగ్ర వాటర్ సెక్యూరిటీ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళిక ద్వారా ప్రస్తుత నీటి వనరులను శాస్త్రీయంగా అంచనా వేసి, భవిష్యత్తు అవసరాలను తీర్చడంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో నీటి సంరక్షణ, వాడిన నీటి శుద్ధి ఒ పునర్వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, ఆధునిక సాంకేతికతల ద్వారా నాన్-రెవెన్యూ వాటర్ తగ్గింపు మరియు నీటి పంపిణీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జీవీఎంసీ "డ్రింక్ ఫ్రం ట్యాప్ " కార్యక్రమాన్ని అమలు చేస్తూ గృహాలకు 24 గంటల సురక్షిత తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటోందని, ఇది కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 మిషన్ కు అనుగుణంగా అమలవుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా సిస్టమ్స్ మరియు ఆటోమేటెడ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ ద్వారా నీటి నాణ్యత మరియు సరఫరాను పర్యవేక్షిస్తున్నామన్నారు. నీటి నాణ్యతను నిర్ధారించేందుకు మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ల ద్వారా నీటి నమూనాలను శుద్ధికి ముందు మరియు తర్వాత రియల్ టైమ్‌లో పరీక్షిస్తున్నామన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ 2.0 కింద 10 నీటి వనరుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి, ఇవి భూగర్భ జలాల నిల్వను పెంచడంతో పాటు నగర అందాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఈ సంవత్సరపు థీమ్ "నీరు మరియు లింగ సమానత్వం గా ఉండగా, గృహ స్థాయి నుండి నగర స్థాయి వరకు నీటి నిర్వహణలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ తెలిపారు.

# "ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం"

### మంత్రి లోకేష్‌కు తిరుమల వేదికగా కృతజ్ఞతలు తెలిపిన తేదేపా యువనేత గంటా రవి తేజ



**భీమిలి, సిటిజన్ టైమ్స్, మార్చి 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేరుస్తూ, ఉగాది పర్వదినాన 'జాబ్ క్యాలెండర్' విడుదల చేసినందుకు రాష్ట్ర ఐటీ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి భీమిలి నియోజకవర్గ యువ నాయకులు గంటా రవితేజ ధన్యవాదాలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా టీడీపీ యువనేత గంటా రవితేజ ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గ తెలుగు యువత నాయకులు, ప్రతినిధులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుద్యోగుల కష్టాలను గుర్తించి, పక్కా ప్రణాళికతో ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టిన లోకేష్ నిర్ణయం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలని, నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మద్దతుతో ఈ మంచి ప్రభుత్వం రాబోయే 15 ఏళ్ళు పాటు సుస్థిరంగా పాలన సాగించాలని శ్రీవారిని మొక్కుకున్నట్లు టీడీపీ యువనేత గంటా రవితేజ తెలిపారు.

# మార్చి 23న పీజీఆర్ఎస్ / రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు

### ప్రజా సమస్యల పరిష్కారానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి -జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిటిజెన్ టైమ్స్ మార్చి 21**

మార్చి 23, సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లాస్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీ ఆర్ఎస్) , రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలను అనివార్య కారణాలవల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 కాల్ సెంటర్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమస్యలు, ఫిర్యాదులను 1100 కాల్ సెంటర్ ద్వారా నమోదు చేయవచ్చని, పరిష్కార స్థాయి తెలుసుకునే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# కాకినాడ పోర్ట్ ఏరియాలోని బియ్యం గోదాములు, చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్





**కాకినాడ బ్యూరో ఇన్చార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 21**

పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జెసి హెచ్చరిక కాకినాడ జిల్లాలో పేదలకు అందించే పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ పోర్ట్ ఏరియాలోని వివిధ బియ్యం గోదాములను, చెక్ పోస్టులను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లి బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులా నాయక్, పోలీస్, టెక్నికల్ అసిస్టెంట్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్, పోర్ట్ అధికారుల బృందం 29 గోదాములను తనిఖీ చేశారు. తొలుత బొంబాయి కాటా వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను, గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం స్టాక్ వివరాలు, రవాణా రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానంపై సమగ్రంగా పరిశీలించి వివరాలు ఆరా తీశారు. అనుమానాస్పదంగా ఉన్న నిల్వలు, రికార్డులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఎలాంటి అక్రమాలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని జెసి అపూర్వ భరత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో పేదలకు అందించే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందించే బియ్యం సరైన లబ్ధిదారులకు చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వల్ల నిజమైన లబ్ధిదారులు నష్టపోతారని, అందువల్ల ఇలాంటి చర్యలను పూర్తిగా అరికట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ ఈ సందర్భంగా హెచ్చరించారు.గోదాముల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, ప్రతి దశలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో పిడిఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా చర్యలు కొనసాగిస్తామని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. ఈ పరిశీలనలో జెసి వెంట కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, ఏఎస్ఓ లక్ష్మీ ప్రసన్న దేవి, పౌరసరఫరాల శాఖ డీటీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, పోలీస్ అధికారు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు.. మాజీ ఎమ్మెల్యే వర్మ




**పిఠాపురం, సిటిజన్ టైమ్స్, మార్చి 21**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం పట్టణంలో శనివారం మాజీ ఎమ్మెల్యే వర్మ పిఠాపురం టౌన్ లో పర్యటించారు. ముందుగా 24వ వార్డు కత్తులగూడెం వద్ద గల దర్గాను సందర్శించి, అక్కడ గల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం 4వ వార్డు శెట్టిబలిజ పేటలో నూతన ఆలయ ప్రారంభోత్సవం, సీతారాములు వారు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకకు హాజరై, విరాళంగా లక్ష రూపాయలు ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగపాలెం వరుస దొంగతనాలు -ముఠా అరెస్ట్





**లింగపాలెం (సిటిజన్ టైమ్స్) మార్చి 21**

లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పరిధి లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠా నీ ధర్మాజీగూడెం పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు ఏ ఎస్ పి సుస్మిత రామనాథన్ వివరాలు వెల్లడించారు ఈ సంవత్సరం ఫిబ్రవరి 27 మార్చి 3 తేదీలలో జరిగిన చోరీలకు సంబంధించిన నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు వారి నుంచి 38 గ్రాముల బంగారం , కొంత నగదు , ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుల రామకృష్ణ



**రావులపాలెం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

మండలం లోని ముమ్మిడివరప్పాడు గ్రామం కాపా వారి రజస్వల వేడుకకు విచ్చేసిన సందర్భంగా ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తో పాటు యువ నాయకులు బండారు సంజీవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చింతా శంకరమూర్తి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

ముస్లిం సోదరులు కు రంజాన్ శుభాకాంక్షలు ను శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి తెలియజేశారు. బండారులంక లో.మహ్మద్ నబీ .మసీదు లో పవిత్ర రంజాన్ పండుగ లో పాల్గొని దుప్పట్లు. కర్జూరం లను ముస్లిం సోదరులకు లకు పంపిణీ చేశారు. ఇమ్మాశీ హాజత, ప్రెసిడెంట్ పఠాన్ షాలీమ ఖాన్,ఫిరోజా ఖాన్,కాళేశ్ వలి పాల్గొన్నారు.



# ఈద్గాలో పాల్గొని పార్ధనలు చేసి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపియజేసిన మంత్రి

**రంజాన్ ముందే తమ సొంత నగదుతో సుమారు. రూ.15 లక్షలతో రంజాన్ కానుకలు అందజేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివ కొలుసు పార్ధసారధి.**




**నూజివీడు:( సిటిజన్ టైమ్స్) మార్చి 21**

ఏలూరు జిల్లా,నూజివీడు పట్టణంలో రంజాన్ సందర్భంగా ఈద్ఘాలో ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక పార్ధనలు చేసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ప్రేమతో ఆలింగనం చేసిన మంత్రి . అనంతరం పేద ముస్లీం సోదరులకు సహాయం చేసిన మంత్రి. అభివృద్దే ఆయన అజెండా. సంక్షేమమే ఆయన లక్ష్యం. పేద ప్రజలకు అన్ని వేళలా సాయం చేసి అదుకోవడమే ఆయనకు సంతోషం ఆయనే రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి.తమ సొంత నగదు వెచ్చించి నూజివీడు పట్టణంలో నూజివీడు నియోజకవర్గములోని ముస్లీం సోదరులకు రంజాన్ రెండు రోజుల ముందే రంజాన్ పర్వదిన సందర్భంగా సుమారు. రూ.15 లక్షల వెచ్చించి 15వందల మంది ముస్లీం సోదరులకు కానుకగా నూతన వస్త్రాలను అందించి ముస్లీం సోదరులకు ముందే రంజాన్ పండుగ సంతోషాన్ని నింపిన మంత్రి మాట్లాడుతూ సాంప్రదాయలతో కూడిన రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులకు చిరు కానుక అందించడం తమ మనసుకి ఎంతో ఆనందాన్ని కలగజేసింది అని, శాంతి, సహనం, పరమత సహనం, క్రమశిక్షణ, తనపై తనకు నియంత్రణ ఉపవాసం ఉండడం వలన సంక్రమిస్తాయని అది కేవలం ముస్లీం సోదరులకు మాత్రమే ప్రత్యేకం అని తెలియజేశారు.ప్రేమ, త్యాగం,సహనం సాటి మనిషికి సహాయం చేయడం సాటి మనిషిని ఆపదలో ఆదుకోవడంలో ముస్లీం సోదరులు వారికి వారే సాటి అని అన్నారు. అంతిమ దైవ గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని ప్రతి ముస్లిం సోదరులు తన సంపాదనలో రెండున్నర శాతాన్ని పేదలకు పంచడం ద్వారా పేదవారు గొప్పవారు అని తారతమ్యం లేకుండా అందరూ కలిసి పండగని ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. ముస్లీం సోదరుల అభివృద్ధి కి సుమారు. రూ.180 కోట్లు ఇప్పటికే ఇచ్చామన్నారు. వచ్చే బక్రీద్ కల్లా ఈద్గా పూర్తి చేసి ముస్లీం సోదరులకు అందిస్తామన్నారు. ముస్లీం సోదరుల హజ్ యాత్రకు. రూ.100కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. త్వరలో సాదీ ఖాన పూర్తి చేసి సుందరంగా తయారు చేసి సర్వ హంగులతో తీర్చిదిద్ది ముస్లీం సోదరుల కళ్ళలో ఆనందం నింపుతానని అన్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లీం సోదరులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కడప, విజయవాడ దర్గాను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ నియమించిన షేక్ నిజాముద్దీన్ మరియు పది మంది సభ్యులతో కూడిన కమిటీ చాలా బాగా పనిచేస్తుందని, వారు చాలా తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపించారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముస్లీం సోదరులకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లీం సోదరులకు పెద్ద పీఠ వేసిందన్నారు. ఆనాడు అబ్దుల్ కలామ్ ని రాష్ట్ర పతిని చేయడంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాత్ర మరువలేనిది తెలియజేసారు. మరియు షరీఫ్ గారిని శాసన మండలి చైర్మన్ చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ ముస్లీం సోదరులను అన్ని రకాలుగా రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చి హక్కును చేర్చుకొన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. ముస్లిం సోదరులు పవిత్రస్థలం అయిన మక్కా సందర్శించడానికి ప్రభుత్వం ఆర్థికంగా తమ సహాయ సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, కూటమి నాయకులు ముస్లీమ్ మత పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి శరీర సౌష్టవ పోటీలు

**కాజులూరు,సిటిజెన్ టైమ్స్, మార్చి 21**

కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో మార్చి 22న ఆదివారం జోనల్ స్థాయి శరీర సౌష్టవ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చందాల మల్లి బాబు మీడియాకు తెలిపారు.ఈ పోటీలలో కాకినాడ, ఈస్ట్ గోదావరి,వెస్ట్ గోదావరి,ఏలూరు, శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు.ఇండియన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయిన ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్, గోల్డెన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చందాల ఆదినారాయణ ట్రస్ట్, దక్ష జిమ్, సాలిడ్ ఫిట్‌నెస్ (కాకినాడ) సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు చందాల మల్లిబాబు మాట్లాడుతూ,సుమారు 9 జిల్లాల నుంచి బాడీ బిల్డర్లు పాల్గొంటున్నారని తెలిపారు.పోటీలను వీక్షించేందుకు పలు ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ పోటీలను 10 విభాగాల్లో నిర్వహించనుండగా, ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాలకు రూ.3000, రూ.2000, రూ.1000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందజేయనున్నారు. అదనంగా, ప్రతి విభాగంలో విజేతలతో "చాంపియన్ ఆఫ్ చాంపియన్స్" రౌండ్ నిర్వహించి, మొదటి స్థానానికి రూ.40,000, రెండవ స్థానానికి రూ.20,000 నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.ఇతర అతిథులుగా సనపల ధనరాజు,తాడి రామారెడ్డి,కోట తాతబ్బాయి, మొహిద్దీన్ తదితరులు పాల్గొననున్నారు.న్యాయ నిర్ణేతలుగా ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జడ్జి కమిటీ సభ్యులు వ్యవహరించనున్నారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు చందాల మల్లిబాబు (ఫోన్: 9951599945)ను సంప్రదించవచ్చు.



## డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా 23 కుటుంబాలకు సహాయం



**కాజులూరు, సిటిజన్ టైమ్స్ ,మార్చి 21**

రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, శ్రీ పోలిశెట్టి లక్ష్మీసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా మరణించిన వారి కుటుంబాలకు సహాయం అందజేశారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కె.గంగవరం, కాజులూరు, రామచంద్రపురం మండలాల్లోని మొత్తం 23 కుటుంబాలను పరామర్శించి, వారికి నిత్యావసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్, కె.గంగవరం మండల అధ్యక్షుడు చిర్రా రాజకుమార్,పోలిశెట్టి పెదబాబు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మదన గోపాలస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవము..





**మలికిపురం సిటిజన్ టైమ్స్, మార్చి 21**

అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం, మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామంలో శ్రీ శ్రీ మదన గోపాలస్వామి దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినారు. రాజోలు శాసన సభ్యులు దేవ వర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు ఆలయం అంచలంచెలుగా ఆలయం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - జిల్లా ఎస్పీ రాహుల్ మీనా






**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు.జిల్లాలోని ఎస్.హెచ్.ఓ లు, పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ప్రధానంగా ఈ క్రింది అంశాలపై దృష్టి సారించారు. వయసు నిండకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనం నడపడం ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి, మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ లేని వారికి జరిమానా విధించడంతో పాటు ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు. కేవలం జరిమానాలు విధించడమే కాకుండా,రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. "ప్రజల రక్షణే మా ప్రాధాన్యత. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. ముఖ్యంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, హెల్మెట్ మరియు వాహన పత్రాలను కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఈ సందర్భంగా హెచ్చరించారు.

## వాడపల్లి వెంకన్నకు రూ.17లక్షల విలువైన 108 గ్రాముల బంగారు శఠగోపాన్ని కానుకగా ఇచ్చిన భక్తులు...

### ఎమ్మెల్యే బండారు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కానుకను సమర్పించిన ఉద్దరాజు సోదరులు...



**ఆత్రేయపురం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారికి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఉద్ధరాజు రాఘవరాజు, సూర్యనారాయణరాజు సోదరులు తమ మాతృమూర్తి ఉద్ధరాజు సత్యవతమ్మ పేరు మీద రూ.17 లక్షల విలువైన 108 గ్రామాల బంగారు శఠగోపాన్ని కానుకగా స్వామివారికి సమర్పించారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే బండారు సమక్షంలో ఈ కానుకను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజులకు ఉద్ధరాజు సోదరులు అందజేశారు. దాతలను ఎమ్మెల్యే బండారు అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే బండారు ఆలయంలో జరుగుతున్న ఉచిత క్యూలైన్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. వృద్ధులకు, చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.ఆలయానికి వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికరంగా స్వామి దర్శనం జరిగేలా చూడాలన్నారు.

## రోహిణి తల్లి పిల్ల ఆసుపత్రి వారిచే ఉచిత మెడికల్ క్యాంప్



**అల్లవరం సిటిజన్ టై మ్స్ మార్చి21**

మండలలో బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమలాపురం ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ప్రముఖ గర్భిణీ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వి శారద, బోడసకుర్రు గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ మా గ్రామంలో కార్పొరేట్ హాస్పిటల్ రోహిణి డాక్టర్స్ ఇద్దరూ వచ్చి 150 మంది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కాక చిన్నపిల్లలకు అవసరమైన టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేసినందుకు రోహిణి హాస్పటల్ మరింత అభివృద్ధి చెంది రానున్న రోజుల్లో పల్లెటూరులో మరిన్ని క్యాంపులు నిర్వహించాలని కోరుకుంటూ బోడస కుర్రు క్రాంపు నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, పంచాయతీ కార్యదర్శి చిట్టిబాబు, బిల్లు కలెక్టర్ ఇళ్ల వినాయక రావు, రొక్కాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ మొయిల గణపతి, దొమ్మేటి రాధాకృష్ణ, ముత్యాల బాబి, పంచాయతీ స్టాపు, హెల్త్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ డి ఆర్ సి జిల్లా సమీక్ష కమిటీసమావేశం

**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిట్ జెన్ టైమ్స్ మార్చి 21**

ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం (డీ.ఆర్.సి) కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డీఆర్సీ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## రంజాన్ ఈద్ శుభాకాంక్షలతో తేనీటి విందులో అమూల్య...



**రాజోలు సిటిజన్ టైమ్స్, మార్చి 21**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలం లో పవిత్ర రంజాన్ పర్వదినంన ముస్లిం సోదర సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య శుభాకాంక్షలు తెలియజేసినారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాజోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్ ఇంటి వద్ద ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందులో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. క్రమ శిక్షణ, దానగుణం, సోదర భావం మూర్తీభవించిన రంజాన్ పండుగ మన సమాజంలో ఐక్యతను మరింత పటిష్ఠం చేయాలని అమూల్య కోరారు. అల్లాహ్ పట్ల అచంచలమైన భక్తి విశ్వాసంతో నెల రోజులపాటు కట్టిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లిం సోదరులందరి ప్రార్థనలు ఫలించి, ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని అమూల్య ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వారు అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని, పవిత్ర పండుగ మీ జీవితాల్లో కొత్త కాంతులను నింపాలని, ఆ అల్లాహ్ ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అమూల్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం, రామవరప్పాడుల్లో అత్యాధునిక పోలీస్ స్టేషన్ల నిర్మాణం

### - శాంతిభద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు.



**గన్నవరం:( సిటిజన్ టైమ్స్ ): మార్చి:21**

నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రజల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, గన్నవరం సీఐ శివ ప్రసాద్, హనుమాన్ జంక్షన్ సీఐ ఎల్. రమేష్, ఆత్కూరు ఎస్ఐ లక్ష్మీ నరసింహమూర్తితో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శాంతిభద్రతల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న గన్నవరం పోలీస్ స్టేషన్‌ను రూ.3 కోట్ల వ్యయంతో అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన భవనంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తన హయాంలోనే ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఈ నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వంపై భారం లేకుండా సి ఎస్ ఆర్ నిధులు మరియు ఎన్నారై ల సహకారంతో సమీకరించి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం రూపొందించిన నిర్మాణ ప్రణాళికను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. విజయవాడ రూరల్ పరిధిలోని 9 గ్రామాల ప్రజల సౌకర్యార్థం రామవరప్పాడులో నూతన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన స్థల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో స్థానిక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగి, పోలీస్ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, ఆత్కూరులో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను త్వరలో హోమ్ మంత్రి అనితతో కలిసి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## రేషన్ బియ్యం అక్రమ తరలింపు దారులపై ఉక్కు పాదం...



**కాకినాడ బ్యూరో ఇంచార్జ్ సిటిజన్ టైమ్స్ మార్చి 21**

కాకినాడ పోర్టు నందు 5 లారీలలో 140 మెట్రిక్ టన్నులు పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా జిల్లా పౌరసరఫరాధికారి, కాకినాడ మరియు వారి సిబ్బంది సీజ్ చేయటం జరిగినది.

**సదరు లారీలలో:**

16-8798 - 35 మెట్రిక్ టన్నులు (గోల్డెన్ ఆగ్రోస్, గాడాల)

05- 3987 - 30 మెట్రిక్ టన్నులు (గురుదత్త రైస్, రాజానగరం)

05- 1890 - 25 మెట్రిక్ టన్నులు (శ్రీ బాలాజీ బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్, జగ్గంపేట)

13-3246 - 25 మెట్రిక్ టన్నులు (ఆగ్రోస్, విశాఖపట్నం)

24- 57 57 - 25 మెట్రిక్ టన్నులు (శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్ మిల్, మోతుకూరు)

మొత్తం 140 మెట్రిక్ టన్నుల బియ్యం అక్రమంగా కాకినాడ పోర్టు ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి అవుతుండగా సీజ్ చేయడం జరిగింది.

జిల్లా పౌరసరఫరాధికారి సత్యనారాయణ రాజు తెలిపిన వివరం ప్రకారం సదరు బియ్యం నువ్వు శాంపిల్స్ తీసుకొని ఎనాలసిస్ చేయగా ఫోర్ట్ ఫైడ్ కెర్నల్స్ ఉన్నట్లుగా గుర్తించిన పిదప నిత్యవసర వస్తువులు చట్టం 1955 ప్రకారం నమోదు చేయడం జరిగింది. అక్రమంగా రవాణా చేయుచున్న మిల్లర్స్ మరియు ట్రేడర్స్, లారీ డ్రైవర్లు, యాజమాన్యంపై క్రిమినల్ చర్య తీసుకోనున్నారు. సీజ్ చేయబడిన బియ్యం విలువ ?65 లక్షలు, లారీల విలువ ?60 లక్షలు, మొత్తం ?1.25 కోట్లు. జిల్లా పౌరసరఫరాధికారి కాకినాడ వారు తెలిపిన వివరం ప్రకారం, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు పోర్టులో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అక్రమంగా పిడిఎస్బియ్యం కొన్న, అమ్మిన, రీసైకిలింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సదరు వ్యక్తులను రిమాండ్కు పంపించడం జరుగుతుందని సత్యనారాయణ రాజు తెలియజేశారు.

## ప్రజా దర్బార్ ద్వారా పేదల కష్టాలు తీరుస్తాం

### - ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, సిటిజన్ టైమ్స్ మార్చి 21**

మలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు "ప్రజా దర్బార్" నిర్వహించారు.ఉదయం నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజా దర్బార్‌లో ప్రజల నుండి మొత్తం 73 వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. అందిన వినతుల్లో ప్రధానంగా పెన్షన్లు, రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ సమస్యలు, ఇతర మౌలిక వసతులపై ప్రజలు మొరపెట్టుకున్నారు.కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకే ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నల్లా నరసింహమూర్తిని సన్మానించిన ఎమ్మెల్యే



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

విజయవాడలో శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సాహితీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం పొందిన సీనియర్ తెలుగు లెక్చరర్,శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, "నడకకవి" నల్లా నరసింహమూర్తిని ప్రపంచ కవిత దినోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, సన్మానించారు.నాలుగు దశాబ్దాలుగా తెలుగు భాషకు, ఆధునిక తెలుగు సాహిత్యాని కి చేస్తున్న నిరంతర సేవలను వారు ప్రశంసించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారం తీసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ,ఈ సందర్భంగా పునస్కార గ్రహీత నరసింహమూర్తి అన్నారు. తనను ప్రోత్సహిస్తున్న శాసనసభ్యులు ఆనందరావు కు కృతజ్ఞతలు తెలిపారు. కవులను సాహిత్యాన్ని ప్రోత్సహిస్తూ ప్రతిభను వెలికి తీస్తున్న మీరు సమాజానికి స్ఫూర్తి దాయకులు అని కవి నరసింహమూర్తి ని శాసనసభ్యులు ప్రశంసించారు.కార్యక్రమంలో పెచ్చెట్టి విజయలక్ష్మి, కంకటాల రాంబాబు పాల్గొన్నారు.

## వీరేశ్వరస్వామి హుండీ ఆదాయం 13 లక్షలు

**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మార్చి 21**

నియోజకవర్గంలోని ఐ పోలవరం మండలం మురమళ్ల గ్రామంలో నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శనివారం చేపట్టారు.చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి.సత్యనారాయణ,తనిఖీ అధికారి జె రామలింగేశ్వర రావు సమక్షంలో హుండీలు లెక్కించారు.138 రోజులకు గాను, ఆలయ ప్రధాన హుండీ రు.13 లక్షల 11 వేల 858/, అన్నదానం హుండీ రు.43 వేల 131/, వెరసి మొత్తం రూ.13 లక్షల 54 వేల 989/ ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఈమొత్తాన్ని స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా లో జమచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు, సత్య సాయి సేవకులు, గ్రామస్తులు,ఆలయ అర్చక, పురోహిత కార్యాలయ సిబ్బంది ఉన్నారు.





# ఈ పది రకాల పళ్లతో... బరువు పెరగడం ఖాయం

ఈ పది రకాల పళ్ళతో... బరువు పెరగడం ఖాయం.. ఏమిటవి?

చక్కెరల శాతం ఎక్కువగా ఉండే కొన్ని రకాల పళ్లు

జ్యూస్ రూపంలో తీసుకుంటే మరింత ఎక్కువగా కేలరీలు

అలాగని మొత్తంగా మానేయవద్దని, పోషకాలు మిస్సవుతామని చెబుతున్న వైద్య నిపుణులు

కొందరు సరిగా ఆహారం తీసుకోకుండానో, తిన్నది సరిగా అరగకపోవడం వల్లనో సన్నగా, పీలగా ఉంటుంటారు. మరికొందరు సరిగా తిన్నా, తినకున్నా బరువు పెరిగిపోతూ ఉంటారు. ఇలాంటి రెండు రకాల వారు కూడా పలు రకాల పళ్లు తినడం వల్ల ప్రయోజనం ఉంటుంది. కొన్ని రకాల పళ్లు బరువు తగ్గడానికి తోడ్పడితే, మరికొన్ని రకాలు బరువు పెరగడానికి దారితీస్తాయి. వైద్య నిపుణులు చెబుతున్న ప్రకారం.. బరువు పెరగడానికి కారణమయ్యే పళ్లు, వాటి నుంచి శరీరానికి అందే శక్తి ఎంతో చూద్దామా..

**మామిడి పళ్లు**

వీటిలో సహజంగానే చక్కెర పదార్థాలు ఎక్కువ. ప్రతి 100 గ్రాముల మామిడి పండ్ల నుంచి శరీరానికి 60 కేలరీల శక్తి అందుతుంది. డైటింగ్ లో ఉన్నవారు వీటిని కాస్త తక్కువగా తీసుకుంటే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**అరటి పళ్లు**

ఈ పళ్లలో కార్బోహైడ్రేట్లు, చక్కెర పదార్థాలు ఎక్కువ. బాగా పండిన వాటిలో అయితే చక్కెరలు మరీ ఎక్కువగా ఉంటాయి. ప్రతి వంద గ్రాముల అరటి పళ్ల నుంచి 89 కేలరీల శక్తి అందుతుంది.

**సీతాఫలాలు**

ఈ పండ్లలో ప్రతి వంద గ్రాములకు 94 కేలరీల శక్తి వస్తుంది. చక్కెరల శాతం ఎక్కువగా ఉండటమే దీనికి కారణం. కానీ దీనిలో పోషకాలు కూడా చాలా ఎక్కువే.

**ద్రాక్ష పళ్లు**

తియ్యగా మంచి రుచితో ఉండే ద్రాక్ష పళ్ల నుంచి ప్రతి 100 గ్రాములకు 67 కేలరీల శక్తి వస్తుంది. మనకు తెలియకుండానే ఎక్కువగా తినేసే పళ్లలో ఇవి ఒకటి.

**సపోటా..**

దీనిలో ప్రతి 100 గ్రాములకు 83 కేలరీల శక్తి వస్తుంది. బాగా పండిన వాటిలో అయితే చక్కెరల శాతం మరీ ఎక్కువ. అలాగే పోషకాలూ బాగానే ఉంటాయి.

**పనస గింజలు**

అద్భుతమైన పోషకాలకు నిలయమైన పనస గింజల్లోనూ కేలరీల ఎక్కువే. ప్రతి 100 గ్రాముల పనస నుంచి 95 కేలరీల శక్తి వస్తుంది.

**లిచీ పళ్లు..**

ఈ రకమైన పళ్లలో ఫైబర్ వంటివి తక్కువ. చక్కెరల శాతం ఎక్కువ. ప్రతి 100 గ్రాముల లిచీల నుంచి 66 కేలరీల శక్తి అందుతుంది.

**ఖర్జూరాలు**

చక్కెరలు అత్యంత ఎక్కువగా ఉండే వాటిలో ఖర్జూరం కీలకమైనది. రుచిగా ఉండటం వల్ల తెలియకుండానే ఎక్కువగా తినేస్తుంటాం. ప్రతి వంద గ్రాముల ఖర్జూరాలలో ఏకంగా 282 కేలరీల శక్తి ఉంటుంది.

**దానిమ్మ పళ్లు**

విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లకు నిలయమైన దానిమ్మ పళ్లలో ప్రతి 100 గ్రాములకు 83 కేలరీల శక్తి ఉంటుంది. ముఖ్యంగా దానిమ్మ రసం తాగితే శరీరంలో షుగర్ లెవల్స్ వేగంగా పెరుగుతాయి.

**అంజీర్ పళ్లు (ఫిగ్స్)**

ఈ పళ్లలో ప్రతి వంద గ్రాములకు 74 కేలరీల శక్తి ఉంటుంది. అదే ఎండు అంజీర్ అయితే.. ఇంతకు మూడింతల కేలరీలు ఉంటాయి. అయితే ఎండు అంజీర్ నుంచి ఎన్నో అద్భుతమైన పోషకాలు లభిస్తాయి.

**అలాగని ఈ పళ్లకు దూరంగా ఉండొద్దు..**

ఈ పది రకాల పళ్లు తింటే బరువు పెరుగుతామన్న భావనతో వాటికి దూరంగా ఉండవద్దని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఎందుకంటే.. పళ్లు అంటేనే విటమిన్లు, కొన్నిరకాల ప్రొటీన్లు, ఖనిజాలకు నిలయమని చెబుతున్నారు. అందువల్ల అన్ని రకాల పళ్లను కొంత మొత్తంలో తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిదని సూచిస్తున్నారు.

# ఆరోగ్యం



## రోజుకో గుడ్డు తింటే...

# గుండెకు మంచిదేనా?

*శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారు?*

*గుడ్ల నుంచి అన్ని రకాల పోషకాలు అందే వీలు*

*అధిక ప్రొటీన్లు, కొలెస్ట్రాల్ వల్ల కొన్ని రకాల ఇబ్బందులు*

*గుండె జబ్బులున్న వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణుల సూచనలు*



గుడ్లు సంపూర్ణ పోషకాహారం అని ఎప్పటి నుంచో ప్రచారంలో ఉన్నదే. రోజుకు ఒక గుడ్డుతో మంచి ఆరోగ్యం సొంతమవుతుందన్నది వైద్యులు కూడా చెబుతున్నదే. కానీ ఇటీవలి కాలంలో మధుమేహం, కొలెస్ట్రాల్ పెరగడం, గుండె జబ్బుల సమస్యల నేపథ్యంలో కోడిగుడ్ల వినియోగంపై భిన్నమైన అభిప్రాయాలు ఎన్నో ప్రచారంలోకి వస్తున్నాయి. మరి రోజుకో గుడ్డు తింటే మన గుండెకు మంచిదేనా? దానివల్ల జరిగే మేలు, కీడు ఏమిటో... శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారో తెలుసుకుందామా...

**గుడ్లతో ప్రయోజనాలేమిటో, ఇబ్బందేమిటో..**

గుడ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువ. ప్రొటీన్లు ఎక్కువ. అంతేకాదు మన శరీరానికి అవసరమయ్యే అన్ని రకాల పోషకాలు గుడ్లలో ఉంటాయి. అందుకే వాటిని సంపూర్ణ ఆహారం అంటారు.

గుడ్లలోని విటమిన్ ఏ, విటమిన్ బీ12, సెలీనియం వంటివి మన రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండేందుకు తోడ్పడుతాయి.

మన శరీరంలో గుండె ఆరోగ్యానికి కీడు చేసే హెమోసిస్టీన్ అనే అమైనో ఆమ్లాన్ని బ్రేక్ చేయగల ఖోలైన్ అనే ప్రొటీన్ గుడ్లలో ఉంటుంది. అంటే గుండెకు చెడు చేసే పదార్థాన్ని తొలగిస్తుంది.

అంతేకాదు ఖోలైన్ ప్రొటీన్ మెదడును ఉత్తేజితంగా ఉంచే న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా మెదడు ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది.

వయసు మీదపడటం వల్ల వచ్చే అంధత్వం, కండరాల క్షీణతను నివారించగల ల్యూటిన్, జియాక్సంథిన్ వంటి ఎంజైములు గుడ్లలో ఉంటాయి. కంటి చూపును మెరుగుపరుస్తాయి. చర్మం ముడతలు పడకుండా తోడ్పడుతాయి.

**మరి గుండె ఆరోగ్యం సంగతేమిటి?..**

గుడ్ల నుంచి వచ్చే కేలరీలు తక్కువే. అదే సమయంలో శరీరానికి అత్యవసరమైన ప్రొటీన్లు ఎక్కువ. డైటింగ్ చేసేవారికి ఇది మంచి ఆప్షన్ అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఉడికించుకుని తినే ఒక గుడ్డు నుంచి 78 కేలరీలు మాత్రమే వస్తాయి. నూనెలు, ఇతర పదార్థాలు కలిపి చేసే వంటల్లో ఆయా పదార్థాల కేలరీలు కలుస్తాయి. కాబట్టి ఉడకబెట్టిన గుడ్డుతో మేలు ఎక్కువ. పూర్తి ఆరోగ్యంగా ఉన్నవారు నిత్యం గుడ్డు తీసుకోవడం వల్ల పెద్దగా సమస్య ఏమీ ఉండదని.. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుడ్లలోని ప్రొటీన్లు, అమైనో ఆమ్లాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుందని వివరిస్తున్నారు. గుండె జబ్బులు ఉన్నవారు ఉడికించిన గుడ్లలోని తెల్లని భాగాన్ని తీసుకుని... మధ్యలోని పసుపు పచ్చని భాగాన్ని వదిలేస్తే సరిపోతుందని స్పష్టం చేస్తున్నారు. గుడ్లలో ప్రొటీన్లు ఎక్కువ కావడం, ఫైబర్ లేకపోవడం వల్ల... అధికంగా గుడ్లు తింటే గ్యాస్, జీర్ణ సమస్యలు, కడుపునొప్పి వంటివి వచ్చే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అంతేకాదు.. నాన్ ఆల్కాహోలిక్ ఫ్యాటీ లీవర్ (కాలేయ వ్యాధి) వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# దేశంలో ప్రశాంతంగా గాలి పీల్చుకోవడానికి అనువైన సిటీ ఏదంటే..!

*ఏక్యూఐ 50 లోపు ఉన్న నగరాల్లో ఐజ్వాల్ టాప్*

*దేశవ్యాప్తంగా ఎనిమిది నగరాలు కాలుష్యరహితం*

*పొరుగు రాష్ట్రం కర్ణాటకలోనూ రెండు నగరాల్లో గాలి నాణ్యత భేష్*

దేశ రాజధాని ఢిల్లీ గ్యాస్ ఛాంబర్ గా మారిపోయింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) దారుణంగా పడిపోయింది. పీల్చే గాలి విషపూరితంగా మారిపోయిందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి మన దేశంలో ప్రశాంతంగా గాలి పీల్చుకునే ప్రదేశం ఎక్కడుందని అంటే.. మిజోరాం రాష్ట్రంలో ఉందని నిపుణులు చెబుతున్నారు. మిజోరాం రాజధాని ఐజ్వాల్ లో గాలి నాణ్యత బాగుందని అంటున్నారు. ఈ సిటీలో ఏక్యూఐ కేవలం 29 పాయింట్లేనని చెప్పారు. అంటే.. ఐజ్వాల్ ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుకుంటున్నారని అర్థం. అంతేకాదు ఈ నగరంలో ట్రాఫిక్ చికాకులు, వాహనాల రణగొణ ధ్వనులూ లేవట. శబ్ద, వాయు కాలుష్యానికి దూరంగా ప్రశాంతంగా ఉంటుందని మిజోరాం ప్రభుత్వం చెబుతోంది. మన పొరుగు రాష్ట్రం కర్ణాటకలోనూ రెండు నగరాలలో గాలి నాణ్యత చాలా బాగుందని తాజా నివేదిక ఒకటి వెల్లడించింది.

**దేశంలో ఏక్యూఐ 50 లోపున్న నగరాలు ఇవే..**

| సిటీ, రాష్ట్రం | ఏక్యూఐ |
|---|---|
| ఐజ్వాల్ (మిజోరాం) | 29 |
| నాగావ్ (అసోం) | 38 |
| త్రిస్సూర్ (కేరళ) | 43 |
| బాంగల్ కోటె (కర్ణాటక) | 46 |
| నాహర్ లాగున్ (అరుణాచల్ ప్రదేశ్) | 48 |
| గువాహటి (అసోం) | 48 |
| రామనాథపురం (తమిళనాడు) | 48 |
| ఛామరాజనగర్ (కర్ణాటక) | 50 |



## ఇవి తింటే శరీరంలో క్రిములు ఔట్?

# మంచి ఇమ్యూనిటీ కూడా!

*శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసే పదార్థాలు*

*పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లతో అద్భుత ప్రభావం*

*సూక్ష్మక్రిముల నిర్మూలనకు తోడ్పడుతూనే మంచి ఆరోగ్యానికీ దారి*











మన చుట్టూ వైరస్ లు, బ్యాక్టీరియాలు, ఫంగస్ లు వంటి సూక్ష్మజీవులెన్నో. మనం తాకే ప్రతిచోటా ఈ సూక్ష్మక్రిములు ఉంటుంటాయి. వివిధ మార్గాల ద్వారా మన శరీరంలోకి ప్రవేశిస్తుంటాయి. అలా ప్రవేశించిన సూక్ష్మక్రిములను మన శరీరంలోని రోగ నిరోధక కణాలు గుర్తించి, దాడి చేసి నిర్మూలిస్తాయి. అలా రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ పది రకాల ఆహారం బాగా తోడ్పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవేమిటో తెలుసుకుందామా...

**నిమ్మకాయ...:** నిమ్మ రసంలో ఉండే విటమిన్ సి సూక్ష్మక్రిములను నిర్మూలించగలదు. అదే సమయంలో నిమ్మరసం శరీరంలోని విష, వ్యర్థ పదార్థాలను తొలగించి ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. జీర్ణ వ్యవస్థనూ మెరుగు పరుస్తుంది.

**పసుపు..:** మనం వంటల్లో వాడే పసుపులో ఉండే కర్క్యుమిన్ అద్భుతమైన ఔషధమనే చెప్పవచ్చు. దీనికి సూక్ష్మక్రిములను సంహరించే, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ (వాపు)ను తగ్గించే లక్షణాలు ఉన్నాయి.

**లవంగాలు...:** లవంగాలలో ఉండే యూజెనాల్ అనే రసాయన పదార్థానికి సూక్ష్మజీవులను నిర్మూలించే సామర్థ్యం ఎక్కువ. బ్యాక్టీరియాలు, వైరస్ లతో సమర్థవంతంగా పోరాడేలా రోగ నిరోధక వ్యవస్థకు తోడుగా నిలుస్తుంది. అంతేకాదు నోటి ఇన్ఫెక్షన్లను, గొంతు నొప్పిని తగ్గిస్తుంది.

**దాల్చిన చెక్క...:** దాల్చిన చెక్కలో ఉండే సిన్నమాల్డిహైడ్ రసాయనం అద్భుతమైన సూక్ష్మక్రిమి నాశినిగా పనిచేస్తుంది. ఎన్నో ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది.

**వెల్లుల్లి...:** వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే రసాయనం సహజమైన యాంటీ బయాటిక్ గా పనిచేస్తుంది. బ్యాక్టీరియాలు, వైరస్ లను నిర్మూలించడమే కాదు... జలుబు, ఇతర ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది.

**అల్లం ..:** ఇది కూడా సహజమైన యాంటీ మైక్రోబియల్ ఆహారం. ముఖ్యంగా శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి, జీర్ణ వ్యవస్థ మెరుగుపడటానికి తోడ్పడుతుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

**తులసి...:** మనం ఎంతో పవిత్రంగా భావించే తులసి... అద్భుతమైన ఔషధమనే చెప్పవచ్చు. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడమే కాదు... జ్వరం, దగ్గు, జలుబు వంటి సమస్యలు ఎన్నింటితో తగ్గిస్తుంది.

**తేనె...:** సహజమైన తేనెకు యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ సామర్థ్యం ఉంటుంది. ఇందులోని పదార్థాలు ఎన్నో ఇన్ఫెక్షన్లతో పోరాడుతాయి. ఇమ్యూనిటీని పెంచుతాయి. గాయాలను త్వరగా మానిపోయేలా చేస్తాయి.


**వేప...:** ఆయుర్వేదంలో విస్తృతంగా వాడే వేప ఆకులు కూడా ఇమ్యూనిటీకి బాగా తోడ్పడుతాయి. స్వల్ప మొత్తంలో వేప రసాన్ని తీసుకుంటే... రక్తం శుభ్రమవుతుంది. చర్మ సమస్యలు తగ్గుతాయి.

**మిరియాలు...:** వీటిలో ఉండే పెపరైన్ అనే రసాయనం కూడా ఇమ్యూనిటీని పెంచి సూక్ష్మక్రిములను నిర్మూలిస్తుంది. వివిధ రకాల పోషకాలను శరీరం సమర్థవంతంగా సంగ్రహించుకోవడానికి తోడ్పడుతుంది.

# పెళ్లి తర్వాత జోరు పెంచిన విజయ్ దేవరకొండ.. ఏకంగా 5 చిత్రాలు.. క్యూలో దిగ్గజ దర్శకులు



సొనాల్ చౌహాన్ సొగసైన బ్లాక్ గ్లామ్ లుక్‌లో స్టన్స్



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. పెళ్లి తర్వాత తన వ్యక్తిగత జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, ప్రొఫెషనల్ లైఫ్‌లో మునుపెన్నడూ లేని విధంగా స్పీడ్ పెంచారు. ఏకంగా ఐదు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. దిగ్గజ దర్శకులతో జతకడుతూ, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విజయ్ దేవరకొండ క్రేజీ లైనప్ వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**బాక్సాఫీస్ వేటలో 'రణబాలి', 'రౌడీ జనార్ధన':**

విజయ్ దేవరకొండ ప్రస్తుతం నటిస్తున్న చిత్రాల్లో 'రణబాలి' అత్యంత కీలకంగా మారింది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం సెప్టెంబర్ 11, 2026న విడుదల కావడానికి సిద్ధంగా ఉంది. దీనితో పాటు రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న 'రౌడీ జనార్ధన' (ఎఱ15) పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ పక్కా మాస్ ఎంటర్టైనర్ విజయ్‌ను మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందని అభిమానులు నమ్మకంగా ఉన్నారు.

**క్యూలో దిగ్గజ దర్శకులు.. భారీ లైనప్:**

ఈ రెండు సినిమాలే కాకుండా, విజయ్ దేవరకొండ మరికొన్ని సెన్సేషనల్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 'హాయ్ నాన్న' సినిమాతో తన ప్రతిభను చాటుకున్న డైరెక్టర్ శౌర్యువ్‌తో ఒక కొత్త సినిమా చేయబోతున్నారు. ఇక వీటితో పాటు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ సుకుమార్‌తో ఒక క్రేజీ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉంది. అలాగే మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్‌తో కూడా ఒక సినిమా లైన్‌లో పెట్టినట్లు సమాచారం. గౌతమ్ తిన్ననూరితో చేస్తున్న ఎఱ12 ప్రాజెక్ట్ కూడా షూటింగ్ జరుపుకుంటోంది. ఇలా వరుసగా ఐదు సినిమాలతో విజయ్ రాబోయే రెండేళ్లపాటు థియేటర్లలో సందడి చేయనున్నారు.

**రౌడీ బాయ్ పాన్ ఇండియా ప్లాన్:**

విజయ్ దేవరకొండ కేవలం తెలుగు మార్కెట్ మీదనే కాకుండా, పాన్ ఇండియా లెవల్లో తన మార్కెట్ పెంచుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఆయన ఎంచుకుంటున్న కథలు ఇప్పుడు చాలా వైవిధ్యంగా ఉంటున్నాయి. ఇక రెగ్యులర్ లవ్ స్టోరీలకు భిన్నంగా యాక్షన్, పీరియాడిక్ డ్రామాలు ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ఈ భారీ లైనప్ చూస్తుంటే పెళ్లి తర్వాత విజయ్ దేవరకొండ కెరీర్ మరో రేంజ్‌కు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రష్మికతో చేస్తున్న సినిమా రికార్డులను తిరగరాస్తుందని ట్రేడ్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. రౌడీ బాయ్ ఫ్యాన్స్‌కు మాత్రం రాబోయే రోజుల్లో పండుగే అని చెప్పాలి.



సారా అర్జున్ యొక్క రాయల్ ఎత్నిక్ లుక్ స్పాట్‌లైట్‌ను దొంగిలించింది

# భారత్-ఐర్లాండ్ టీ20 సిరీస్ షెడ్యూల్ ఖరారు

**జూన్‌లో ఐర్లాండ్‌తో టీమిండియా రెండు టీ20 మ్యాచ్‌ల సిరీస్**

**ప్రపంచకప్ గెలిచాక భారత జట్టు ఆడబోయే తొలి టీ20 సిరీస్ ఇదే**

**జూన్ 26, 28 తేదీల్లో బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్‌ల నిర్వహణ**

**ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్ ముగిశాక ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనున్న భారత్**



టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత క్రికెట్ జట్టు తన తదుపరి సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఈ సిరీస్‌లోని రెండు మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్ వేదికగా జూన్ 26, 28 తేదీల్లో జరుగుతాయి.

2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత జట్టు ఆడబోయే తొలి టీ20 సిరీస్ ఇదే కావడం విశేషం. ఐపీఎల్ 2026 ముగిసిన అనంతరం టీమిండియా తొలుత ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్టు, మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. జూన్ 20న వన్డే సిరీస్ ముగిసిన వెంటనే భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. ఈ సిరీస్ పూర్తికాగానే జులై 1 నుంచి ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ ప్రారంభమవుతుంది.

"సీనియర్ పురుషుల జట్టు 2026 జూన్‌లో ఐర్లాండ్‌లో రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం పర్యటిస్తుంది"

అని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఎనిమిదేళ్లలో భారత్ మూడుసార్లు (2018, 2022, 2023) ఐర్లాండ్‌లో పర్యటించినప్పటికీ 2007 తర్వాత బెల్‌ఫాస్ట్‌లో ఆడటం ఇదే తొలిసారని బోర్డు వివరించింది.

మరోవైపు ఐర్లాండ్ జట్టు కూడా తీరిక లేకుండా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుంది. న్యూజిలాండ్‌తో చారిత్రక టెస్టు మ్యాచ్, భారత్‌తో సిరీస్, ఆ తర్వాత ఆగస్టులో ఆఫ్ఘనిస్థాన్‌తో ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది.

**భారత్ – ఐర్లాండ్ సిరీస్ షెడ్యూల్:**

మొదటి టీ20: జూన్ 26 (బెల్‌ఫాస్ట్, భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు)


రెండో టీ20: జూన్ 28 (బెల్‌ఫాస్ట్, భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు)

# 15 ఏళ్ల క్రికెటర్.. ఒక్క సెంచరీతో రికార్డులు బద్దలు



అంతర్జాతీయ మహిళల టీ20లో రువాండా బ్యాటర్ ఫ్యానీ సరికొత్త ఘనత సృష్టించింది. నైజీరియా ఇన్విటేషనల్ మహిళల అంతర్జాతీయ టీ20 టోర్నమెంట్‌లో శుక్రవారం ఘనాతో జరిగిన మ్యాచ్‌లో ఫ్యానీ (111: 65 బంతుల్లో 17 ఫోర్లు) శతకం బాదింది. అంతర్జాతీయ టీ20ల్లో అతిపిన్న వయసులో (15 ఏళ్ల 223 రోజులు) సెంచరీ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ నెలకొల్పింది. అంతేకాకుండా మహిళల అంతర్జాతీయ టీ20 చరిత్రలో అరంగేట్రంలోనే సెంచరీ చేసిన తొలి క్రీడాకారిణిగా నిలిచింది. గతంలో ఉగాండాకు చెందిన ప్రోస్కోవియా అలకో పేరిట ఉన్న రికార్డును ఫ్యానీ అధిగమించింది. అలకో 2019లో మాలీపై 116 పరుగులు చేసింది. అప్పుడు ఆమె వయసు 16 ఏళ్ల 233 రోజులు. ఇక 2005లో టౌంటన్‌లో ఇంగ్లాండ్‌పై ఆసీస్ మాజీ క్రికెటర్ కారెన్ రోల్టన్ నెలకొల్పిన ఓ రికార్డునూ ఫ్యానీ అధిగమించింది. అరంగేట్ర మ్యాచ్‌లో కారెన్ 96 పరుగులతో అజేయంగా నిలిచింది. ఇప్పుడు సెంచరీతో ఫ్యానీ ఆ రికార్డును బద్దలు కొట్టింది. మహిళల అంతర్జాతీయ టీ20 అరంగేట్రంలో అత్యధిక స్కోరు నమోదు చేసిన బ్యాటర్‌గానూ నిలిచింది. పురుషుల క్రికెట్‌లో అంతర్జాతీయ టీ20 సెంచరీ రికార్డు అత్యంత పిన్న వయస్కుడైన ఫ్రాన్స్‌కు చెందిన గుస్తావ్ పేరిట ఉంది. 18 ఏళ్ల 280 రోజుల వయసులో అతడు స్విట్జర్లాండ్‌పై సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. దీంతో ఫ్యానీ అంతర్జాతీయంగా తక్కువ వయసులోనే శతకం చేసిన క్రికెటర్‌గా అవతరించింది.మొదట బ్యాటింగ్ చేసిన రువాండా 3 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో ఘనా కేవలం 88/8 స్కోరుకే పరిమితమై ఓటమి పాలైంది. తన అద్భుతమైన శతక ఇన్నింగ్స్‌కు ఫ్యానీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది.

# ఒక్క క్షణం వృథా చేయొద్దు.. ఈసారి మరింత పోటీ: విరాట్ కోహ్లీ వార్నింగ్




డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి కప్పును నెగ్గాలని చూస్తోంది. ఇప్పటికే స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ సాధన మొదలుపెట్టేశాడు. అయితే, ఈసారి పోటీ తీవ్రంగా ఉంటుందని.. ఒక్క క్షణం కూడా వృథా చేయొద్దని సహచరులను హెచ్చరించాడు. ఈ మేరకు తమ జట్టు ప్రాక్టీస్‌కు సంబంధించి ఆర్సీబీ ఓ వీడియో గ్లింప్స్‌ను షేర్ చేసింది. అందులో ప్రధాన కోచ్ ఆండీ ఫ్లవర్ జట్టులోకి వచ్చిన కొత్త ప్లేయర్లకు స్వాగతం పలికాడు. ఈ సందర్భంగా సీజన్‌లో ఎలాంటి పోటీ ఉంటుందో విరాట్ కోహ్లీ ఉద్బోధించాడు."గత మూడు సీజన్లలో మన కుర్రాళ్లు చాలా కష్టపడ్డారు. గతేడాది మనం ఛాంపియన్‌లుగా నిలిచాం. అయితే, ఈసారి మరింత పోటీ ఉండబోతోంది. ఇతర జట్లు కూడా బలంగా ఉన్నాయి. మనకున్న ఈ కొన్ని రోజుల్లో ఒక్క క్షణం కూడా వృథా చేయొద్దు. మనమే ముందుండాలి. ఈ రెండున్నర నెలలు 120 శాతం శ్రమిద్దాం. సవాళ్లను ఎదుర్కొనేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటేనే అర్థమవుతోంది" అని విరాట్ కోహ్లీ అన్నాడు.

**మనం స్క్వాడ్‌ను బలోపేతం చేశాం: ఆండీ**

"కొత్త సీజన్ ప్రారంభానికి ముందు జట్టుతో కలిసిన ప్లేయర్లకు స్వాగతం. ఇటీవల అండర్ -19 వరల్డ్ కప్‌ను నెగ్గిన భారత జట్టులో సభ్యులు కనిష్క్, విహాన్‌కు శుభాకాంక్షలు. గత వేలం చాలా ఆసక్తికరంగా మారింది. మన స్క్వాడ్‌ను చాలా బలంగా మార్చుకున్నాం. నాణ్యమైన ఆటగాళ్లను ఎంపిక చేసుకున్నాం. ఈ సీజన్‌లోనూ మెరుగైన ఆటతీరు ప్రదర్శిస్తామని ఆశిస్తున్నా" అని ప్రధాన కోచ్ ఆండీ ఫ్లవర్ వెల్లడించాడు.

**మళ్లీ ఆర్సీబీదే టైటిల్: అశ్విన్**

"ఐపీఎల్ టైటిల్‌ను నెగ్గడం ఏ జట్టుకైనా సులువేం కాదు. ఇప్పుడున్న స్క్వాడ్‌తోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రెండోసారి విజేతగా నిలుస్తుందని భావిస్తున్నా. జట్టు పునర్నిర్మాణంలో ఆర్సీబీ చాలా తెలివిగా వ్యవహరించింది. హేజిల్ వుడ్ అందుబాటులోకి వచ్చి.. ఫిల్ సాల్ట్ ఫామ్ అందుకొంటే ఆర్సీబీకి తిరుగుండదు" అని మాజీ క్రికెటర్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్సీబీ తన తొలి మ్యాచ్‌ను మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776